## శ్రీతిరుపతి గంగమ్మఆలయంలో సర్పయాగం

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో బుధవారం ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర బాబు అధ్వర్యంలో ఘనంగా సర్ప యాగం, అశ్లేష బలిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు హాజరై పూజలో పాల్గొన్నారు. వేదపండితులు శ్రీ సోమశేఖరశాస్త్రి అధ్వర్యంలో సర్పయాగం జరిగింది. కాగా అమ్మవారికి సుమారు 30కిలోల వెండితో తొమ్మిది తలలతో రూపొందించిన నూతన నాగపడిగ అలంకరణలో గురువారం నుంచి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మహిళాభక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





## గుడిమల్లం అలయం వద్ద అరకు కాఫీ

ఏర్పేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం గుడిమల్లం అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయం సమీపంలో బుధవారం కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్ జిల్లాలో మొదటి సారి అరకు కాఫీని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులు, మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ స్వయం ఉపాధి పథకాలను అమలుచేస్తుందని, దానిని ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. గుడిమల్లంకు చెందిన డి.శశికళ తాను స్వయం ఉపాధి కోసం పిఎంఇజిపి పథకంలో రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఆమెకు ప్రభుత్వం రూ.9లక్షలు రుణం మంజూరు చేసిందన్నారు. ఇందులో 35శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. డిఆర్‌డిఏ ద్వారా సహాయం అందించిందన్నారు. కలెక్టర్‌తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఏర్పేడు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డి మండల నాయకులు హాజరయ్యారు.

### కాణిపాకంలో నూతన సంవత్సరాదికి

# ఏర్పాట్లు పూర్తి

### 4 గంటల నుండే సర్వదర్శనం -ఆలయ చైర్మన్, ఈఓలు



కాణిపాకం ఆలయం వద్ద ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఆలయ ఈఓ

కాణిపాకం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ వి.మణి నాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు తెలిపారు. హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఎటువంటి హంగు ఆర్భాటాలు, ప్రత్యేక ఏర్పాట్లు లేకుండానే నిరాడంబరంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం గురువారం నూతన సంవత్సరాదికి ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన సంవత్సరాది రోజున స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే ఆవకాశమున్నందున దేవస్థానం వద్ద ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు త్వరితగతిన స్వామి దర్శనం కల్పించేందుకు ఉచిత దర్శనంతో పాటు 100 శీఘ్రదర్శనం, 150 అతి శీఘ్రదర్శనం భక్తులకు వేర్వేరుగా అదనంగా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే లడ్డూ ప్రసాదాల విక్రయం కోసం అదనంగా నాలుగు కౌంటర్లును ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు తెలిపారు. అలాగే ఈనెల 27న జరిగిన సమన్వయ కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ సూచనల మేరకు ఆలయంలో కూలైన్లులో వేచివుండే భక్తులకు నిరంతరం బాదంపాలు, బిస్కెట్‌లను పంపిణీ చేయనున్నట్లు ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఆలయంలో జనవరి 1న గురువారం అర్ధరాత్రి 12 గంటలకు ఉభయదారులచే స్వామివారికి ప్రత్యేక అభిషేకం, చందనాలంకారం అనంతరం తెల్లవారుజామున 4 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు కొనసాతుందని తెలిపారు.

# తిరుమలలో వైభవంగా ద్వాదశి చక్రస్నానం

### సేవకులుగా పల్లకీమోసిన అధికారులు





తిరుమల, డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:
ఇలవైకుంఠమ్ తిరుమలలో వైకుంఠద్వాదశి పర్వదినాన పవిత్ర పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు బుధవారం ఉదయం చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. ద్వాదశి ఘడియల్లో ఈ పవిత్రమైన కార్యక్రమం చేపట్టడం సంప్రదాయం. ఈ మహోత్సవానికి ముందు తెల్లవారుజామున 5గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి వారిని పల్లకీలో వేంచేపుచేసి ఆలయం సమీపంలోని పుష్కరిణివద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సహజంగా స్వామివారిని, పల్లకిని అర్చకులు, వాహనమోతదారులు మోయడం పరిపాటి. అయితే ద్వాదశి చక్రస్నానమహోత్సవం సందర్భంగా స్వామివారి అమ్మవార్లు అధిరోహించిన పల్లకిని ఆలయంవద్ద నుండి మాఢవీధుల్లో పుష్కరిణి వరకు టిటిడి ఈఓ అనిల్‌కుమాం "సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, అర్చకులు మోశారు. స్వామివారి సేవకులుగా పల్లకి మోసిన వీరు తన్మయత్వంతో పునీతులయ్యారు. ఈ భాగ్యం మాకు కలగడం స్వామీ నీ సేవకు మేము అంటూ పుణ్యఫలంగా భావించారు.

## అంతా సంతోషం... ఏర్పాట్లుతో భక్తజనం పరవశం

### -పలకరించి సేవలడిగిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు





తిరుమల, డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:
ఏడుకొండల వెంకన్న ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా రెండవరోజు బుధవారం టోకెన్ పొందిన భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనంచేసుకున్నారు. వైకుంఠ దర్శనాలకు సంబంధించి కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కగా ఏర్పాట్లు చేశారు. పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డుసభ్యులతో కలసి ఆలయంలోపల క్యూలైన్‌లో భక్తులను పలకరించి దర్శనం వివరాలు, కంపార్టుమెంట్లలో కల్పించిన సౌకర్యాలు, లడ్డూ కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ లైన్లు తనిఖీ చేశారు.

# ప్రణాళికాబద్ధంగా ఫ్లెమింగో ఫెస్టివల్ : కలెక్టర్

సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సూళ్లూరుపేట కేంద్రంగా పులికాట్, నేలపట్టు విశిష్టతను చాటుతూ ప్రతి ఏటా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను జనవరి 10, 11 తేదీల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక టివిఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను గతంలో కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గతంలో ఐదుచోట్ల మాత్రం సందర్శకులకు కనువిందు చేసేలా పక్షుల వీక్షణ, బోటు షికార్, ఇతర కార్యక్రమాలకు ఏర్పాటు చేసేవారని, ప్రస్తుతం వీటితో పాటు ఇరకందీవికి బోట్ షికారు, వరదయ్యపాలెం మండలం ఉబ్బలమడుగు జలపాతం సందర్శన కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఫెస్టివల్ రాష్ట్రస్థాయి ఫెస్టివల్ జాబితాలో ప్రభుత్వం చేర్చినట్లు తెలిపారు. గత సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్‌ను మూడురోజుల పాటు నిర్వహించామని, ప్రస్తుతం రెండురోజుల పాటు పండుగను నిర్వహించి మరింత ప్రాముఖ్యతను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు తమ ఇంట్లో పండుగలాగా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో పర్యాటకులను ఆకర్షించే విధంగా అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బోటులో లైఫ్‌జాకెట్లు, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట్ల రోడ్లు, అటకానితిప్ప ప్రాంతంలో వ్యూ పాయింట్స్ సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట ప్రాంత ప్రజలకు సంక్రాంతి పండక్కి ముందుగా వస్తున్న పండుగ ఇది అని, దీన్ని అందరూ మన ఇంట్లో పండుగలాగా భావించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జూనియర్ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు కిరణ్మయి, భానుప్రకాష్‌రెడ్డి, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు తదితరులు పాల్గొన్నారు.

# శివభక్తులకు సకల సదుపాయాలు

### కొత్త కౌంటర్లతో వెసులుబాటు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో నూతన సంవత్సర కానుకగా త్వరలోనే ఆన్‌లైన్ సదుపాయం కల్పిస్తున్నారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రకటించినట్లే ఆలయంలో ఎక్కడా నగదు బదిలి లేకుండా ఆన్‌లైన్ సదుపాయం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఒకటవ, రెండవ గోపురాల నుంచి ప్రవేశించే భక్తులకు కొత్తగా రూ.1.4కోట్లతో 8కౌంటర్లను నిర్మిస్తున్నారు. ఇక్కడ ఎలాంటి నగదు బదిలికి అవకాశం లేకుండా ఆన్‌లైన్ సదుపాయం కల్పిస్తున్నారు. అలాగే మూడునాలుగు గోపురాల నుంచి ప్రవేశించే భక్తులకు ఆలయ పరిపాలనా భవనాలు, త్రినేత్ర అతిథి గృహం వద్ద కౌంటర్లను ఏర్పాటు చేసారు. వీటిని ప్రయోగాత్మకంగా ట్రైల్ రన్ చేస్తున్నారు. అయితే మహాశివరాత్రి లోపల రంగుల గోపురం వద్ద నిర్మిస్తున్న కౌంటర్లను పూర్తి చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు. గతంలో ఒక్కొక్క కౌంటర్ ఒక్కొక్క చోట ఉండటంతో దళారులు భక్తులను నిలువు దోపిడి చేసే వారు. మధ్యపెట్టి తమజేబులను నింపుకునే వారు. ఈ విధానాలకు చెక్ పెట్టడానికి ఆలయాధికారులు నిర్ణయించారు. వారి నిర్ణయానికి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మద్దతు ఇవ్వటంతో కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నారు.

ఆన్‌లైన్ సేవలకు స్పందన:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత నెల రోజులుగా ఆన్‌లైన్ సేవలతో అభిషేకాలు సేవలు నడుస్తున్నాయి. ఆన్‌లైన్‌టో పాటు ఆప్ లైన్‌లో కూడా కొన్ని టిక్కెట్లును అందుబాటులో ఉంచుకున్నారు. విఐపిలకు అత్యంత ప్రధాన మైన వారికి ఆఫ్‌లైన్ టిక్కెట్లును అందిస్తున్నారు. ఇందులో కొన్ని టిక్కెట్లు ఇఓ అందుబాటులో ఉన్నాయి. వాటిని కోరిన వారి ప్రాధాన్యతను బట్టి కేటాయిస్తున్నారు. ఆలయంలో క్యాస్‌లెస్ విధానాలకు వేదికలు సిద్ధం చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ప్రస్తుతం నగదు కోసం పట్టణంలో వెంపర్లాడుతున్నారు. ఆలయం కౌంటర్లలో ఆన్‌లైన్ లేనందువల్ల సొమ్ముల కోసం పట్టణంలోని దుకాణాల వద్ద ఫోన్ చేస్తాం! నగదు ఇవ్వండని

### జిల్లాలో 2.67లక్షల మందికి పెన్షన్లు : కలెక్టర్

శాంతిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లాలో జనవరి నెలకు గాను 267481మందికి 115.17 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపం లో పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లు దండికుప్పంగ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో జనవరి నెల పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. పెన్షన్లను నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని లేకుంటే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. బుధవారం పింఛన్లు పొందనివారికి జనవరి 2న అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈసందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. ప్రతినెలా ఏ సమయానికి పెన్షన్లను అందిస్తున్నారని ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీపై లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## కల్యాణ వెంకన్న ఆలయంలో ఆగమోక్తంగా 'చక్రస్నానం'

### తిరుచ్చి వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు

చంద్రగిరి, డిశంబర్ 31 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ద్వాదశి రోజున స్వామి వారి (సుదర్శన చక్రం) చక్రత్తాళ్వార్లకు ఆలయ అర్చకులు చక్రస్నానం ఆగమోక్తంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ద్వాదశి రోజున ఉదయం పుష్కరిణి వద్ద సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధంతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. చక్రస్నానం (అవభృథం)లో శ్రీవారి సుదర్శన చక్రంకు (చక్రత్తాళ్వార్‌కు) పుష్కరిణిలో స్నానం నిర్వహించే స్నపన తిరుమంజనం నిర్వహించారు. అర్చకులు సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీ జలాల్లో ముంచి స్నానం చేయించారు. సాయంత్రం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు విశేష అలంకృతులై తిరుచ్చి వాహనంపై తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాద్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి.మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి, బాలాజీ రంగకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు కీర్తి కిరీటంలో కొత్త వెలుగులు

### అభివృద్ధి పథంలో ఏడాదిన్నర ప్రయాణం
### మాటల మనిషి కాదు..
### చేతల నాయకుడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు డిసెంబర్ 31 ప్రభుత్వవార్త ప్రతినిధి



కాలం మారుతోంది... క్యాలెండర్ మారుతోంది. కానీ చిత్తూరు ప్రజల గుండెల్లో నిలిచిపోయే మార్పు మాత్రం స్థిరంగా సాగుతోంది. 2024లో చిత్తూరు ప్రజలు కన్న కలలు, 2025లో ఆశలుగా మొగ్గతొడిగి, నేడు 2026 ఉదయాన్నే ఫలాలుగా మారుతున్న దృశ్యం మన కళ్ళ ముందు కనిపిస్తోంది. ఈ ప్రగతి ప్రయాణానికి రథసారధి, చిత్తూరు ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెడుతున్న ఈ శుభ తరుణంలో, గడిచిన ఏడాదిన్నర కాలంలో (జూన్ 2024 డిసెంబర్ 2025) చిత్తూరు నియోజకవర్గంలో చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారి దార్శనికత , మరియు ఈ కొత్త ఏడాదిలో ఆయన చిత్తూరు ప్రజలకు ఇవ్వబోతున్న వరాలపై ప్రత్యేక కథనం. 2025 ఫ్లాష్‌బ్యాక్ చిత్తూరు రూపురేఖలు మారిన వేగత దశాబ్ద కాలంగా చిత్తూరు నగరం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేది. గుంతల రోడ్లు, తాగునీటి కటకట, ట్రాఫిక్ నరకం... ఇవి చిత్తూరు ప్రజల నిత్యకృత్యాలు. కానీ, గురజాల జగన్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ పరిస్థితుల్లో స్పష్టమైన మార్పు కనిపించింది. రహదారుల విప్లవం చిత్తూరు నడిబొడ్డున ఉన్న చర్చి వీధి ఎం.జీ. రోడ్డు , మరియు వెల్లూరు రోడ్డు విస్తరణ పనులు రికార్డు సమయంలో పూర్తయ్యాయి. ట్రాఫిక్ చిక్కులు లేకుండా స్వేచ్ఛగా వాహనాలు వెళ్లేలా డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం నగరానికి కొత్త అందాన్ని తెచ్చింది. నీవా నది సుందరీకరణ: దశాబ్దాలుగా మురికి కూపంగా ఉన్న "నీవా నది"ని ప్రక్షాళన చేయాలన్న సంకల్పం 2025లో కార్యరూపం దాల్చింది. నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. సాయంత్రం వేళల్లో నగరవాసులు సేదతీరేలా వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే దూరదృష్టికి నిదర్శనం. అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీటిని సరఫరా చేసే ప్రాజెక్టులోని అడ్డంకులను తొలగించి, 2025 వేసవి నాటికే నగరంలోని 70 ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీటిని అందించడంలో ఎమ్మెల్యే సఫలమయ్యారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని బోధనాసుపత్రిగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవ అమోఘం. గత ఏడాది కాలంలో రూ. 50 కోట్లతో అధునాతన వైద్య పరికరాలను సమకూర్చారు. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ కేంద్రాల సంఖ్యను పెంచారు. నియోజకవర్గంలోని గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మారాయి. డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. యువతకు భరోసా "స్కిల్ హబ్" చిత్తూరుచిత్తూరు అంటే గ్రానైట్ పరిశ్రమ, మామిడి గుజ్జు పరిశ్రమలకు ప్రసిద్ధి. కానీ స్థానిక యువతకు ఉపాధి లేక చెన్నై, బెంగళూరు వలస వెళ్లేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి ఎమ్మెల్యే 2025లో ప్రత్యేక ప్రణాళిక అమలు చేశారు. 2026 నాటికి చిత్తూరును "ఐటీ అనుబంధ నగరంగా" మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రతి సోమవారం తన క్యాంప్ ఆఫీసులో నిర్వహించే ప్రజా దర్బార్ ఒక ఉద్యమంలా సాగుతోంది. 2026 నూతన సంవత్సరంలో చిత్తూరు కోసం ఆయన సిద్ధం చేసిన "మాస్టర్ ప్లాన్"ముఖ్యాంశాలు ఇవే: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి: చిత్తూరు నగరంలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, "దోమల రహిత చిత్తూరు"గా మార్చడం. నగరంలో ట్రాఫిక్ సమస్యను పూర్తిగా నివారించడానికి, మెకానిక్ షెడ్లు, ఆటో గ్యారేజీల కోసం నగరం వెలుపల ఒక సువిశాలమైన "ఆటో నగర్"ను ఏర్పాటు చేయడం. అదేవిధంగా చిత్తూరు మామిడి మరియు టమాటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి, ఒక ప్రత్యేక "ఆగ్రో ప్రాసెసింగ్ జోన్") ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. "మీ నమ్మకమే నా బలం"నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే గుర జాల జగన్ మోహన్ చిత్తూరు ప్రజలనుద్దేశించి ఇలా అన్నారు:చిత్తూరు ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకమే నాకు ఊపిరి. గత 18 నెలల్లో మనం సాధించింది కేవలం ఆరంభం మాత్రమే. 2026లో చిత్తూరును రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నేను అహర్నిశలు శ్రమిస్తానని ఈ

### 3న ఆరుద్ర పూజలు:



ఈ నెల 3న శనివారం స్వామి వారి జన్మనక్షత్రం 'ఆరుద్ర'ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వామి జన్మనక్షత్రం రోజు వేడినీళ్ళ అభిషేకం నిర్వహిస్తామన్నారు. వేకువ జామున స్వామి మూలవిరాట్టు ముందు ఉద్దిపిండి లింగం తయారు చేసి దానికి నేతితో అభిషేకం నిర్వహిస్తామని వివరించారు. ఈ దర్శనం మహాశివరాత్రి పర్వదిన దర్శనంతో సమానమని ఆలయార్చకులు, వేదపండితులు చెబుతున్నారు. ఏడాదిలో ఒకే రోజు స్వామి వారికి వేడినీళ్ళ అభిషేకం నిర్వహిస్తామని వివరించారు. ఆలయంలో ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇఓబాపిరెడ్డి వివరించారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎపిలో పెన్షన్లు

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా లేనివిధంగా సిఎం చంద్రబాబునాయుడు ఎపిలో పెన్షన్లను అందిస్తున్నారని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని కూర్మానిపల్లి గ్రామంలో ఆయన పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులకు 4వేలు, దివ్యాంగులకు 6వేలు, డయాలసిస్ బాధితులకు 10-15వేల వ ంతున ప్రతినెలా వేకువజామునే ఇళ్ల వద్దనే అందేలా సిఎం చర్యలు చేపట్టారన్నారు. ఈ రీతిలో ఎక్కడా పెన్షన్లు అందిస్తున్న దాఖలాలు లేవన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా వృద్ధులు, మహిళలు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించారు. తాగునీటి కొళాయిల వద్ద పారిశుద్యం బాగా లేకపోవడంతో వెంటనే బాగు చేయాలని కార్యదర్శికి ఆదేశించారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీనివాసులు, కో ఇన్చార్జ్ వేడి, మాజీ సర్పంచ్ మహేం ద్ర పాల్గొన్నారు.

## జిల్లాలోపెన్షన్ల పంపిణీలో కుప్పం పురపాలిక టాప్

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ పరిధిలో 5343 పెన్షన్లు ఉండగా బుధవారం మధ్యాహ్నం 3గంటలకే 5081మందికి 95.1శాత ం మేర పంపిణీ చేశామన్నారు. మిగతా వారికి శుక్రవారం పంపిణీ చేస్తామన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కమీషనర్ నేరుగా లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.కాగా నగరి, పుంగనూరు మండలాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

## సౌత్‌జోన్ అంతర్ వర్సిటీ టోర్నీకి జెఎన్‌టియుఎ జట్టు

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో శిక్షణ శిబిరం పూర్తి చేసుకున్న అనంతపురం జెఎన్‌టియు పురుషులు, మహిళల బాడ్మింటన్ జట్లు బుధవారం సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు బయలు దేరింది. ఇటీవలే కెఇసి ప్రాంగణంలో జెఎన్‌టియుఎ జట్లను ఎంపిక చేసి ఇక్కడేశిక్షణ ఇచ్చిన విషయం విదితమే. కాగా జనవరి 3న పురుషుల జట్టు విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీతో, మహిళల జట్టు జనవరి 6న రాజమహేంద్రవరంలోని జిఐఎస్ఎల్ వైద్య కళాశాల జట్టుతో తలపడతాయి. జట్లను బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥బిసి నాగరాజ్, వైస్‌ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్, ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు,వైస్‌ప్రిన్సిపాల్ భాస్కరన్, పిడిసతీష్‌కుమార్‌లు అభినం దించారు.

## ఆర్టీసీ ఎన్‌ఎంయుఎ అధ్యక్షుడు పదవీ విరమణ

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కుప్పం ఆర్టీసీ డిపోలో ఎడిసిగా, కండక్టరుగా విధులు నిర్వహిస్తూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌డిపో అధ్యక్షుడిగా పనిచేసిన మునస్వామి బుధవారం పదవీ విరమణ చేశారు. బుధవారం ఎన్ఎంయుఎ కమిటీ ఆధ్వర్యంలో మునస్వామి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స ంఘ గౌరవాధ్యక్షులు డా॥ సుధీర్, డిఎం టికెస్వామి, ఎడిఎం లక్ష్మీనారాయణ, ఎంఎఫ్ విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మోహన్, నేతలు ఉపేం ద్ర, ప్రసాద్‌కుమార్, జయపాల్, మునెప్ప, నవీన్, రహంతుల్లా, దిలీప్, మొగిలీశ్వర్, జయశ ంకర్ పాల్గొన్నారు.

## ఆణిముత్యాల్లాంటి ముగ్గురు అధికారులు

– కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** జిల్లాకు ముగ్గురు అధికారులు ఆణిముత్యం లాంటివారని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ, ఉద్యానశాఖ డిడి మధుసూధన్‌రెడ్డి, కార్వేటినగరం డైట్ ప్రిన్సిపల్, పూర్వపు డిఇఒ వరలక్ష్మీల పదవి విరమణ పురస్కరించుకుని కలెక్టర్ సుమిత్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా పరిపాలనలో మూడు శాఖలు పునాదులని, విద్య, వ్యవసాయ, ఉద్యాన శాఖలు గ్రామీణ ప్రాంతాలకు పట్టుకొమ్మలన్నారు. ఇవి రైతులతో నిరంతరం సంబంధం వున్న శాఖలన్నారు. డైట్ ప్రిన్సిలప్‌గా రిటైర్డ్ అవుతున్న వరలక్ష్మీ జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి జిల్లా విద్యాశాఖ అధికారి స్థాయి వరకు ఎదగడం శుభసూచమన్నారు. చిత్తూరు జిల్లాలో పుట్టిన ఈమె విద్యా వ్యవస్థలో మంచి మార్పులు తీసుకురావడానికి కృషి చేశారన్నారు. అలాగే వ్యవసాయ శాఖ జెడిగా మురళీకృష్ణ పారదర్శకంగా విధులు నిర్వర్తించారన్నారు. అలాగే ఉద్యానశాఖ డిడి మధుసూదనరెడ్డి మామిడి సీజన్ సందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రతి రైతు వివరాలను సేకరించి ప్రభుత్వ మద్దతు ధర కేజీకి రూ.4 అందించడానికి శ్రమించారన్నారు. వీరు ఇకపై శేష జీవితంను ఆనందంగా గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, సర్వశిక్షాభియన్ పిఒ వెంకటరమణ, జిల్లా సహకార అధికారి లక్ష్మీ, ఇతర జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన జిల్లా అధికారుల కుటుంబసభ్యులు హాజరయ్యారు.

## ఎయిర్ ఫోర్స్ అటాచ్మెంట్ క్యాంపులో ఎస్ జి ఎస్ విద్యార్థి ప్రతిభ

తిరుపతి విద్య డిసెంబర్ 29 ప్రభాత వార్త



తమిళనాడు రాష్ట్రం దిండిగల్ వేదికగా ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఎయిర్ ఫోర్స్ అటాచ్మెంట్ క్యాంప్లో ఎన్సీసీ విద్యార్థి దితిన్ పాల్గొని ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఫ్లయిట్ లెఫ్టినెంట్ పి .ఉదయ, కళాశాల ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డా. జె.కొండలరావు, డా.ఎన్.జగదీష్ కుమార్, డా.కే.కోటేశ్వరయ్య, తదితర అధ్యాపక బృందం అభినందించారు.

## అప్రంటీస్ షిప్ కు ధరఖాస్తులు ఆహ్వానం

తిరుపతి విద్య డిసెంబర్ 29 ప్రభాత వార్త

ఎస్వీయూ లైబ్రరీలో ఏడాది కాలవ్యవధికి లైబ్రరీ అప్రెంటీస్ షిప్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లైబ్రేరియన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్గా ఎమ్ఎల్ ఐ ఎస్ సి కోర్సులల్లో 55శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులని తెలియజేశారు. మొత్తం 7ఖాళీలు ఉన్నాయని అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 17లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పీజీ పరీక్షలు వాయిదా

తిరుపతి విద్య డిసెంబర్ 29 ప్రభాత వార్త

ఎస్వీయూ పరిధిలో ఈనెల 5వ తేదీ నుంచి జరగాల్సిన ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ కోర్సులకు సంబంధించిన మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రాజామాణిక్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెట్ పరీక్ష నేపథ్యం పీజీ పరీక్షలను ఈ నెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు పరీక్షలు వాయిదా వేయాలని పలు మార్లు అధికారులను సంప్రదించి వినతిపత్రం అందజేశారు. దీంతో అధికారులు పరీక్షలను వాయిదా వేశారు.

## జిల్లా స్థాయి పోటీలలో ఎస్వీడబ్ల్యూ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య డిసెంబర్ 29 ప్రభాత వార్త



ఇటీవల ఎస్వీయూ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ జిల్లా స్థాయి సౌత్ జోన్ పోటీలల్లో పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. కబడ్డీ, వాలీబాల్, టేబుల్. టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలలో సత్తాచాటి బహుతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ విద్యార్థులను ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ భారతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుడిమల్లంలో పెన్షన్లు అందించిన కలెక్టర్

ఏర్పేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అందించారు. జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదేశించిన నిరుపేదలకు అందించే పెన్షన్ను కొత్త సంవత్సరం ఒక రోజుముందుగానే అందించాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో కలెక్టర్ గుడిమల్లం గ్రామంలోని పెన్షన్ దారుల గడప గడపకు వెళ్ళి నగదును అందించారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి,తహశీల్దార్ భార్గవి,ఎంపిడిఓ సౌభాగ్యం,గుడిమల్లం చైర్మెన్ బత్తలగిరిబాబు నాయుడు,ధనంజయులు నాయుడు,నాగరాజు నాయుడు,బాలాజి నాయుడు,కకేతినేని సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

బైరెడ్డిపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డిసెంబర్ 31న లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేయడం జరిగినది. ఈ పంపిణీ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు బి ఎం కిషోర్ గౌడ్,పంచాయతీ సెక్రెటరీ మహేష్, తెలుగుదేశం నాయకులు భువనచంద్ర గౌడు, అరుణ్ గౌడ్ పాల్గొన్నారు. రేపు కొత్త సంవత్సరం ప్రారంభవుతున్న దృష్ట్యా డిసెంబర్ 31నే లబ్ధిదారులకు చేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో పంపిణీ చేయడం జరిగినట్లు కిషోర్ గౌడ్ తెలియజేశారు.

## వార్డు మెంబర్ మృతికి సంతాపం

బైరెడ్డిపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



బైరెడ్డిపల్లి మండలం వెంగంవారి పల్లి పంచాయతీ కేంద్రం లోని వార్డ్ మెంబర్ శివ అనారోగ్య కారణాల చేత మృతి చెందడం జరిగినది.ఆయన మృతి పై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బి జే అనిల్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన సోదరుడు ఎంపీటీసీ రాజును కలిసి ఓదార్చారు.

## విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలి

రామకుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సమాజంలో ప్రశాంతమైన జీవితాలు కొనసాగాలంటే విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బల్ల జడ్పీ హైస్కూల్ లో విలువల బడి కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థికి, పౌరులకు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విలువలబడి ఉంటుందన్నారు. దీంతో తల్లితండ్రులు సహకరించి తమ పిల్లలను సమాజంలో మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలోని ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి నారాయణ చారి, టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి, కామరాజు నాయక్,నేతలు రామ్మూర్తి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు ,నాగభూషణం, జయశంకర్, విశ్వనాథ్, రఫీ, ఆదిల్, బాలకృష్ణ, భద్రాచలం, కృష్ణారెడ్డి, మునేంద్ర నాయక్,నారాయణప్ప,నిర్వాహకులు లెనిన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇష్ట వాహనంపై ఊరేగిన దేవదేవుడు

–సాంప్రదాయబద్ధంగా చక్రస్నానం

చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఇష్టవాహనమైన గరుడపై శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఊరేగాడు. ద్వాదశిని పురస్కరించుకొని ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి. గరుడ వాహనంపై స్వామివారు ఊరంతా విహరించారు. హరిమందిరం వద్దగల పుష్కరిణిలో శ్రీవారి చక్రస్నానాన్ని వేద మంత్రాల మధ్య గావించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతం భక్త జనసంద్రమైంది. గ్రామ పెద్దలు వారందరికీ భోజన వసతి కల్పించారు.

## సమస్యల పరిష్కారంలో ఎస్టీయు ముందంజ

చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ఎస్టీయు ముందంజలో వుంటుందని ఎంఇఒ కేశవరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎస్టీయు క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం అభినందనీయమన్నారు. అనంతరం క్యాలం డర్లను ఆవిష్కరించి అందరికీ పంపిపెట్టారు. ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, ఎస్టీయు నాయకులు వసంత, వినోదకుమార్, షబ్బీర్‌అహ్మద్, సుమిత్ర, నాగరత్న,లింగమూర్తి,ఎవి.సుబ్రమణ్యం,వెంటస్వామి, ఎస్టీయు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరణ

చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పొడిచెత్త నిర్వహణను మరింత పటిష్టం చేయడానికి స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపిక కోసం ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జడ్పీ సిఇఒ రవికుమార్‌నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. వీరిని జిల్లా స్థాయి కమిటీ ఈ నెల 9వ తేదీన ఎంపిక చేస్తుందన్నారు. మొదటి దశలో చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యం, చిత్తూరు గ్రామీణ, ఐరాల మండలాలు, తిరుపతి జిల్లాలోని చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి, పీలేరు మండలాల్లో ఈ కార్యక్రమం అమలు అవుతుందన్నారు. ఆయా మండలాల్లో ఇంటింటి నుండి సేకరించిన పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించి, వర్గీకరించి తరలించడంలో స్వచ్ఛ రథం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. స్వచ్ఛ రథం ఆపరేటర్లుగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం మూడు సంవత్సరాలు పొడిచెత్త, స్క్రాప్ నిర్వహణ అనుభవం కలిగి వుండాలని, చెల్లుబాటు అయ్యేలా ట్రేడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి వుండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ఎంపిడిఓలను కలిసి సమర్పించుకోవాల్సి వుంటుందన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు

గుడిపాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



గ్రామాల్లోని ప్రజలకు స్వర్ణ గ్రామం కార్యాలయాల ద్వారా మరింత చేరువగా సేవలు అందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు స్వర్ణ గ్రామం కార్యాలయాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను సులభంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాలనా వ్యవస్థలు మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎనిమిది స్వర్ణ గ్రామాలకు ప్రింటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష, తహసిల్దారు శ్రీనివాసులు, ఏఇలు ప్రసాద్‌నాయుడు, పవన్‌లు, మాజీ జడ్పీటీసీలు బాలాజీనాయుడు, సుమతి మురళీ, సింగిల్‌విండో ఛైర్మన్ ప్రతాప్‌నాయుడు, మాజీ ఎంపిపి నాగరాజుయాదవ్, దేశం ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యయాదవ్, వైస్ ప్రెసిడెంట్ ధనసింగ్, హేమాద్రినాయుడు, హరి, జయదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట పరిమితుల్లో నూతన సంవత్సర వేడుకలు

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు చట్ట పరిమితుల్లో నిర్వహించుకోవాలని చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలో మద్యం దుకాణాలు, బార్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి మూసివేయాలన్నారు. నగర పరిధిలోని ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్లపై నూతన సంవత్సర వేడుకలు పూర్తిగా నిషేధం అన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో బ్రీత్ అనలైజర్ ద్వారా మద్యం సేవించి వాహనాలు నడిపే వారు పట్టుబడితే మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటళ్ళు, ప్రైవేటు ఫంక్షన్ హాళ్ళలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేవారు ముందస్తు అనుమతులు పొందాలన్నారు. అనుమతులు లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వేడుకల ప్రాంగణాల్లో సిసి కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా, పేలుడు పదర్ధాల వినియోగానికి అనుమతులు లేవన్నారు. సైలెన్సర్లు తీసివేసి అధిక శబ్దాలతో రోడ్లపై ద్విచక్ర వాహనాలపై తిరిగే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## డ్రోన్ నిఘాలో చిత్తూరు జిల్లా

– మద్యం సేవిస్తున్న నాలుగు బృందాలను పట్టుకున్న పోలీసులు

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా డ్రోన్ నిఘా నీడకు చేరుకుంది. డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. చిత్తూరు జిల్లా మొత్తం నిరంతరం డ్రోన్ సహాయంతో జల్లెడ పడుతున్న పోలీసు శాఖ బుధవారం చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ప్రజలు గుంపులు గుంపులుగా వున్న విషయంను గుర్తించింది. ఈ మేరకు అక్కడికి చేరుకున్న పోలీసుల నాలుగు బృందాలు మద్యం సేవిస్తూ వుండటంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులుగా చేరి ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలు ఎవరైనా కొనసాగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎస్సీకాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని మల్లానూరు ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామని ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.కాలనీవాసులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి రమ్యలక్ష్మినిఆదేశించారు. అనంతరం మల్లానూరులో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న నూతన ఈద్గా ప్రహరీగోడను ఆయన పరిశీలించారు. అంతకుముందు బూత్ నెం 234లో లబ్దిదారులకు ఎన్టీ ఆర్‌భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.

## ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ

– జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు షణ్ముగరెడ్డి



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని సిఎం నారా చంద్రబాబునాయుడు సామాజిక పెన్షన్ లబ్దిదారులకు ఒక రోజు ముందే పెన్షన్లు పంపిణీ చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాల్టీ పరిధిలోని మొదటి వార్డు కెటి పురం, పాతపల్లూరు గ్రామాల్లో బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి మున్సిపల్ కమీషనర్‌తో కలిసి వార్డు పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ఎలా వుందని అడిగి తెలుసుకుని మరుగుదొడ్లను పరిశీలించారు. అక్కడి డ్రైనేజీ సమస్యపై స్పందించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్వరం కాలువను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని వార్డు సచివాలయ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావు, పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, పట్టణ బిసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, నాయకులు రామస్వామిరెడ్డి, మదన్, మురుగేష్‌రెడ్డి, శివలింగం, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో కలెక్టర్ పర్యటన

పుంగనూరు రూరల్, డిసెంబర్ 31ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పట్టణంలో పలు ప్రాంతాలలో పర్యటించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ భాష, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎంఆర్వో రాము కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురపాలక కార్యాలయం వద్ద అన్నమయ్య జిల్లా అని ఏర్పాటు చేసిన బోర్డును కలెక్టర్ ప్రారంభించారు. తదుపరి పుంగనూరులో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. తూర్పు మొగసాల టిటిడి కళ్యాణ మండపం వీధిలో పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి, లబ్ధిదారులకు వినిపిస్తున్న ముఖ్యమంత్రి సందేశాన్ని గమనించారు. ప్రతి నెలా లబ్ధిదారులకు ఎంత మొత్తంలో నగదు అందుతోందో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణీ సక్రమంగా, పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల లాభాలు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాలపై లబ్ధిదారుల అభిప్రాయాలను కూడా ఆయన నమోదు చేసుకున్నారు.

## నూతన సంవత్సరానికి ముందుగానే ఫింఛన్ల పంపిణీ

చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో ఒక రోజు ముందుగానే ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంను చేపట్టినట్లు భాజపా 37వడివిజన్ ఇన్‌ఛార్జీ, సెంట్రల్ మండల అధ్యక్షుడు జి.షణ్ముగం తెలిపారు. బుధవారం ఉదయం డివిజన్ నందు గల వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పించన్లను ఇంటివద్దకే వెళ్లి సచివాలయ సిబ్బందితో కలసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ అడ్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:



రాష్ట్ర సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చడం కోసం చిత్తూరు శాసనసభ్యులు జగన్మోహన్‌లు అహర్నిశలు శ్రమిస్తున్నారని నగర ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, 32వడివిజన్ అధ్యక్షురాలు హేమావతిలు పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని 32వ డివిజన్‌లో ఎమ్మెల్యే జగన్మోహన్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, సచివాలయసిబ్బంది, పార్టీ నాయకులు త్రిమూర్తినాయుడు, పి రవికుమార్, ఐప్యాక్ కరీం, సోమశేఖర్, వాసు, మొగిలి,మహిళా నాయకురాళ్లు మలర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో జోరుగా సంక్షేమం, అభివృద్ధి

చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటోందని ఎమ్మెల్యే జగన్ మోహన్ తెలిపారు. బుధవారం నగరపాలకపరిధి 36వ వార్డులో పలువురు లబ్దిదారులకు ఎన్టీఆర్ సామాజిక ఫించన్లను పంపిణీ చేసి లబ్దిదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు సూపర్‌సిక్స్ హామిలను అమలుచేశామని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతికుటుంబం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమీషనరు నరసింహప్రసాద్, సహాయకమీషనరు ప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ త్యాగరాజన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు నరేష్, పచ్చయప్ప, గుణశేఖర్, సుబ్రి, రాజశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛగ్రామాల కోసం కలసికట్టుగా శ్రమిద్దాం

**చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** స్వచ్ఛగ్రామాలకోసం నాయకులు, అధికారులు, ప్రజలు కలసికట్టుగా శ్రమిద్దామని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరురూరల్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన, స్వచ్ఛగ్రామం ఆరోగ్యవంతమైన ఊరు కార్యక్రమంలో భాగంగా చెత్తసేకరణ, ట్రైసైకిళ్లు, ఈ ఆటోలను, నాలుగు గ్రామ స్వర్ణ సచివాలయాలకు ప్రింటర్లను ఎమ్మెల్యే పంపిణీ చేసాం ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, నాయకులు చంద్రప్రకాస్, సురేంద్రకుమార్, రఘు, మేషక్, శశికర్‌బాబు, కె రమేష్‌నాయుడు, అనురాధ, మోహన్‌రాజ్, జయచంద్రనాయుడు, నీరజాక్షులనాయుడు, శ్యామ్, జగదీశ్వరనాయుడు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నేత

పూతలపట్టు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పూతలపట్టు మండల ఉద్యోగ వ్యాపారస్తులకు కార్మిక కర్షకులకు తన శ్రేయస్సును కోరుకునే తన అభిమానులకు పూతలపట్టు మండల ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు గుంటూరు మురళి తెలిపారు. అలాగే ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తవణంపల్లె,డిసెంబర్ 31 ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రం తవణంపల్లెలో ఎన్టీఆర్‌భరోసా పించన్లును లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి పించన్లును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి గాంధీ,ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు గోపియాదవ్,క్లస్టర్ ఇన్‌చార్జిలు మోహన్‌నాయుడు, ప్రవీన్, కో కన్వీనర్ కంప్యూటర్ శివ, పలువురు నాయ కులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా మండలంలోని జొన్నగురకల గ్రామంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతి నిధి పి.సప్తగిరి ప్రసాద్ లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పించన్లును పంపిణీ చేశారు.మండల టీడీపీ నాయకులు మధుకుమార్ యాదవ్,జయపాల్, చారాల వినోద్, బాబునాయుడు, రామ చంద్రపాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్టు

2 కేజీల గంజాయి స్వాధీనం

**సత్యవేడు, డిసెంబరు 31 ప్రభాతవార్త:** సత్యవేడు పోలీసుల ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల అక్రమ రవాణాపై చేపట్టిన చర్యల్లో భాగంగా సుమారు 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సత్యవేడులోని ఉలవల చేనుకు చెందిన మహేష్‌బాబు(23)ను అరెస్టు చేశారు. బుధవారం మధ్యాహ్నం సత్యవేడు-ఉలవచేను రహదారిలోని తెలుగు గంగ కాలువ బ్రిడ్జి వద్ద, ఉలవచేను గ్రామం వద్ద అరెస్టుచేసి అతని వద్దనుంచి 2 కేజీల గంజాయిని, మోటారు సైకిల్‌ను చట్ట స్వాధీనం చేసుకున్నారు. సత్యవేడు సీఐ మురళి ఆదేశాల మేరకు నాగలాపురం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ పి.సునీల్, సత్యవేడు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జిగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఈ కేసులో ఇంకా అరెస్టు చేయవలసిన వ్యక్తులు ఇంకా ఉన్నారని, త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని సీఐ మురళి తెలిపారు.ఈ విషయంగా సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళి స్పందిస్తూ ఎవరైనా సరే సత్యవేడు మండల పరిధిలో శాంతిభద్రతలకు భంగం కలిగించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు.

## ఇస్కాన్ సంకీర్తన యాత్రకు స్వాగతం పలికిన శ్రీకాళహస్తి శాఖ

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఇస్కాన్ సారథ్యంలో అఖిల భారత దేశ పాద యాత్రను రథం ద్వారా చేపట్టారు. ఈ బృందం బుధ వారం శ్రీకాళహస్తికి రాగా ఇక్కడి ఇస్కాన్ భక్తులు స్వాగతం పలికారు. ఇస్కాన్ సంకీర్తన పాదయాత్ర భారత దేశంలోని పుణ్యక్షేత్రాలను సందర్శించుకుంటూ ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తికి వచ్చారు. గుజరాత్‌లోని ద్వారకామయి ధామం నుంచి ప్రారం భమైన పాదయాత్ర శ్రీకాళహస్తిలోని నాలుగుమాడావీధుల్లో భక్తులను ఆకట్టుకుంది. వీరు తమ యాత్రలో హరేరామా హరేకృష్ణ నామాలను సంకీర్తనల ద్వారా ప్రచారం చేస్తున్నారు. సంకీర్తనల పట్ల ప్రజలకు అవగాహన కల్పించుటకు చేపట్టినట్లు నిర్వాహకులు వివరించారు. వారితో వస్తున్న సుందరరథంలో బలరామకృష్ణుల విగ్రహాలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపకులు ప్రభు పాద మైనపు విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీకాళహస్తిలోనికి ప్రవేశించినపుడు శ్రీకాళహస్తి ఇస్కాన్ ఇన్‌చార్జి తులసీరామ్ వారి భక్త బృందం స్వాగతం పలికారు.

## సాంస్కృతిక కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకోండి:

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో త్వరలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరిగే సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే కళాకారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆలయ ఇఓ డి.బా పిరెడ్డి బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిపారు. కళాకారులు వారి దరఖాసు తలనుఈనెల15లోపలపంపాలని తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించబడవని ఆయన స్పష్టం చేసారు.

## పరశురామేశ్వరుని దర్శించుకున్న కలెక్టర్

ఏర్పేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురా మేశ్వరుని బుధవారం తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ దర్శించుకున్నారు. వారికి ఆలయ ముఖ ద్వారం వద్ద ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఆల య ఇఓ రామచంద్రారెడ్డి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు ఆలయ వేదపండితులు వంశీకృష్ణచే ఆశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధికి సంబంధించి చైర్మెన్ గిరినాయుడు కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర పర్యాటక శాఖ బస్సులతో పాటు ప్రైవేటు ట్రావెల్స్‌కు సూచించాలని కోరారు. కలెక్టర్ ఇక్కడ జరుగుతున్న మరమ్మత్తులను పరిశీలించారు.

## పెన్షన్ పంపిణి ఓ సామాజిక బాధ్యతగా

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నిరుపేదలకు అందిస్తున్న ఎన్‌టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణిని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఓ సామాజిక బాధ్యతగా తీసుకొని అమలు చేస్తున్నారని రాష్ట్ర కార్యనిర్వాహాక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు అన్నారు. బుధవారం ఆయన 18వ వార్డులోని పూసల వీధిలో పెన్షన్లను పంపిణి చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక్క రోజు ముందుగానే అందించటం పేదల పట్ల ముఖ్యమంత్రికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. ఉమేష్‌రావుతో పాటు మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, మైనారిటి నాయకుడు సయ్యద్ చాంద్‌బాషా, గాజుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవచన కర్తను సత్కరించిన అంజూరు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని బజారువీధిలోని ఒరుగంటి చెంగయ్యశ్రేష్టి సత్రంలో శుకబ్రహ్మాశ్రమం తరపున నిర్వహిస్తున్న భాగవతంలోని అంబరీషోపాఖ్యానం అందిస్తున్న ప్రవచన కర్త కళారత్న, శతావధాని అముదాల మురళిని బుధవారం ముగింపు సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దార్మిక కార్యక్రమాలను నిర్వహించటంలోనూ, అలాగే భాగవతానికి సంబందించి ప్రజల్లో అవగాహన కల్పించటంలో శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఓ వైపు దార్మిక కార్యక్రమాలు మరో వైపు సామాజిక కార్యక్రమాల్లో వైద్యసేవలందించటంలో ఎంతో చొరవ చూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రవచన కర్త ఆముదాలమురళిని దుశ్శాలువతో సత్కరించి చిత్రపటాన్ని అందించారు. అంజూరు శ్రీనివాసులుతో పాటు రత్నం రెడ్డి, పేట జనార్ధన్, శశికుమార్, మురారి స్వరూపన్, గరికపాటి రమేష్, మునికృష్ణారెడ్డి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు పొడవక ముందే ఇంటికి పెన్షన్

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాష్ట్రంలోని నిరుపేదలకు ఎన్‌టిఆర్ భరోసా సామా జిక భద్రత పెన్షన్లను నిర్ణయించిన ఒక్క రోజు ముందే పొద్దుపొడవక ముందే అందిస్తున్న జవాబు దారి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు జవాబుదారి తనం పేదల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అని పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు అన్నారు. ఓ వైపు మంచుపొగతో జనం గజ గజ వణుకుతున్నా సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి తలుపు తట్టి అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం అని ఆయన లబ్దిదారులకు వివరించారు. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన నిరుపేదలకు రూ.4,6,10,15వేలు అందిస్తున్న ప్రభుత్వం ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోని కూటమే అని ఆయన వివరించారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి సభ్యుడు గాదిపాకుల గోపి పాల్గొన్నారు.

## నాదస్వరంతో ముక్కంటీశుని మైమరపించారు:

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్ఘీకాలం తన సంగీత ప్రతిభతో ముక్కంటీశునే మైమరపించారని నాదస్వర విద్యాంసులు కె.మునిరామయ్యను ఇఓ డి.బాపిరెడ్డి ప్రసంశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాదస్వర విద్యాంసులుగా పని చేసి బుధవారం ఉద్యోగ విర మణ చేసిన మునిరామయ్య దంపతులను దేవస్థానం సమావేశం హాలులో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనసేవలను ప్రసంశిస్తూ ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం సందర్భంగా మునిరామయ్య నాదస్వరం విన సొంపుగా ఉండేదన్నారు. అంతేకాక గ్రామోత్సవం పూర్తి అయిన తరువాత బిక్షాల గాలిగోపురం వద్ద వినిపించే నాదస్వరం నాగదేవతలు కూడా నాట్యం చేయాల్సిందే అన్నారు. అలాంటి ఉద్యోగుల ఉద్యోగ విరమణ చేయటం బాదాకరంగా ఉందని అయితే ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన తరువాత ఎవరికైనా రిటైర్‌మెంట్ సర్వసాధారణమన్నారు. ఈ సందర్భంగా మునిరామయ్యదంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్వియులో డిజిటల్ మార్కెటింగ్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సు




***తిరుపతి విద్య, డిసెంబర్ 29 ప్రభాత వార్త*** ఎస్ వి యు లో కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, ప్రిన్సిపాల్ ఆచార్య కె. సుధారాణి ఆధ్వర్యంలో డిసెంబర్ 8, 2025న ఆరం భమైన డిజిటల్ మార్కెటింగ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు డిసెంబర్ 31 నాటికి ముగిసింది . ఈ కోర్సు కెరీర్ గైడెన్స్ , ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎం. ప్రశాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కోర్సుకి 7ప్రొటెక్ డిజిటల్ ,ఐటి సొల్యూషన్స్, తిరుపతి కంపెనీకి చెందిన సిబ్బంది మధులిక , హరీష్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు (మొదటి బ్యాచ్)ఈ కోర్సులో శిక్షణ పొందారు.

## తమిళనాడుకు వెళ్లి పెన్షన్ పంపిణీ

**కుప్పం, డిసెంబర్ 31** ప్రభాతవార్త అనారోగ్యంతో బాధపడుతూ తమిళనాడులో ఉంటున్న ఓ పించను లబ్ధిదారుకి అక్కడికే వెళ్లి పింఛను అందించారు. మండలంలోని కొట్టాలూరు గ్రామ పంచాయతీ గుండ్లమడుగు కు చెందిన భానుమతి అనారోగ్యంతో బాధపడుతూ తమిళనాడులోని తిరుపత్తూరులో తమ బంధువుల ఇంట్లో ఉన్నారు. విషయం తెలుసుకున్న కొట్టాలూరు సర్పంచ్ రాజేంద్రన్, పంచాయతీ కార్య దర్శిమంజునాథ్, మాజీసర్పంచ్ సంజీవ రాజులు నాయుడు తిరుపత్తూరుకు వెళ్లి ఆమెకు పెన్షన్ నగదును అందించారు. దీంతో తను సీఎం చంద్రబాబు నాయుడు కు, సర్పంచ్ రాజేంద్రకు కృతజ్ఞతలు తెలిపింది.

## నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను గౌరవ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ భాషా విజయవాడలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి, ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ అసోసియేషన్ అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వర రెడ్డి, కార్యదర్శి మాధవ నివాస్, గౌరవ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, మాజీ అధ్యక్షుడు మాధవరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పుత్తూరు రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:



పుత్తూరు మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవ మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు, మండల విద్యా శాఖ అధికారి-2 సుబ్రహ్మణ్యంలు మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరగొండ హేమచంద్రరెడ్డి హాజరయ్యారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం పుత్తూరు మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్‌లు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కందల, ఆర్థిక కార్యదర్శి యుగంధర్, గౌరవాధ్యక్షుడు మునిరాములు, ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిలర్ రమేష్, శ్రీనివాసులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జయ చంద్రన్, మహిళా కార్యదర్శి దేవి, సీనియర్ ఉపాధ్యాయులు మునస్వామి, సంఘ నాయకులు శ్రీహరి, అజిత్, రమేష్, పళణి, రాజేష్, వెంకటేషయ్య, ఎల్లప్ప, సోమనాథ్, వెంకటేష్, పీఏశ్రీనివా సులు, నారాయణ స్వామి, నరసింహులు, సుబ్రహ్మణ్యంరాజు, మండల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందు పెన్షన్ల పంపిణీపై హర్షం

విజయపురం, డిసెంబరు 31 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక రోజు ముందుగానే చేపట్టడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతినెల 1వ తేదీ పంపిణీ జరుగుతుండేది. జనవరి 1న సెలవు రోజు వల్ల ఒక రోజు ముందుగానే డిసెంబరు 31ని పంపిణీ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎన్‌టీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచనలతో విజయపురం మండలంలో ఆయా గ్రామాల్లో సంబంధిత పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో అధికారులు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు బుధవారం అందించారు.

## గుట్టు చప్పుడు లేకుండా కొనసాగుతున్న గ్రావెల్ తరలింపు

విజయపురం, డిసెంబరు 31 ప్రభాతవార్త:



మండలంలోని మహారాజపురంలో గుట్టు చప్పుడు గ్రావెల్ తరలింపు కొనసాగుతున్నదని గ్రామస్తులు ఆరోపణలు చేస్తు న్నారు. ఉదయం 10 గంటల లోపు సాయంత్రం4 గంట లకు పైగా గ్రావెల్ తరలిస్తున్నారని, వరుసుగా ఆరు నుంచి 8టిప్పర్లు లోడ్ చేసుకుని ఒకేసారి తరలిస్తున్నారని, తా త్కాలికఅనుమతి ఉన్నా, అనుమతికి మించి గ్రావెల్ తరలిం చారని ఆరోపణలు రావడంతో వారం రోజుల పాటు గ్రావెల్ తరలింపు ఆగింది. కానీ గుట్టు చప్పుడు లేకుండా అదును చూసి రోజువారి 20 నుంచి 30 టిప్పర్లు తరలిం చడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఈ విష యమై అధికారులుపరిశీలించిచర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

## పౌర హక్కులలే సమానత్వ సమాజానికి పునాదులు

– చెన్నారెడ్డి కాలనీలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

తిరుపతిరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రతిపాదించిన పౌరహక్కులే సమానత్వ సమాజానికి పునాదులని తిరుపతిఅర్బన్ తహశీల్దార్ సురేష్‌బాబు అన్నారు. బుధవారం సివిల్ రైట్స్ డేని చెన్నారెడ కాలనీలో నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడికి సమానమని, ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌర హక్కుల అమలే నిజమైన అభివృద్ధికి దారి చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామచంద్ర, అలిపిరి ఎస్ఐ, ఎక్ట్రికల్ ఏఇ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు వాల్ మణి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శృతి మించిన సంబరాలపై పోలీసు దేగకన్ను : సిఐ

చంద్రగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకలలో యువకుల శృతి మించిన సంబరాలపై పోలీసుల దేగకన్ను కాపు కాస్తు న్నట్లు సిఐ సురేష్‌కుమార్ హెచ్చరించారు. న్యూ ఇయ్యర్ వేడుకలకు సంబంధించి బుధవారం ఆయన యువతకు, ఆకతాయిలకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హితవు పలికారు. నూతన సంవత్సర వేడుకల పేరిట బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనం నడపడం, ముఖ్యంగా విన్యాసాల పేరిట యువకులు బైక్ రేజింగ్‌లు, ఆకతాయి చేష్టలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం, దౌర్జన్యాలకు పాల్పడటం, రహదారులపై, కూడళ్లలో కేక్‌లు కట్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే మూల్యం చెల్లించక తప్పదని తేల్చిచెప్పారు.

## పార్టీలకతీతంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

రామచంద్రాపురం, డిశంబర్ 31 ప్రభాతవార్త:



పార్టీలకతీతంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు ఏపిఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. బుధవారం సి.రామాపురం, కమ్మపల్లి పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇంటి వద్దనే పెన్షన్లు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 1వ తారీఖు ఆదివారం, సెలవు రోజులైతే ముందు రోజునే అవ్వ తాతలకు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. పివి పురం పంచాయతీ, బలిజపల్లి గ్రామంలో టిడిపి నాయకులు నూనె రాజేష్, నూనె సుగుణమ్మ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలకు పెన్షన్లు మంజూరు చేసి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కొట్టే నరశింహారెడ్డి, నాయకుడు రామిరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ తేజ, పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శృతి మించితే చర్యలు తప్పవు : ఎస్ఐ

రామచంద్రాపురం, డిశంబర్ 31 ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకలలో యువత శృతిమించితే చర్యలు తప్పవని ఎస్ఐ భక్తవత్సలం హెచ్చరించారు. బుధవారం రామచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో సుఖసంతోషాల నడుమ జరుపుకోవాలన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవ్ పట్ల వాహనాల తనిఖీ ముమ్మరంగా జరుగుతుందనీ, పట్టుబడితే భారీ జరిమానా తప్పదన్నారు.

## శ్రీకాళహస్తిలో గొబ్బమ్మ దర్శనం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ధనుర్మాసం అంటే శ్రీకాళహస్తిలోని నాలుగుమాడావీధుల్లోని ప్రజలకు ప్రతి రోజూ పండగే. కారణం ప్రతి రోజూ గౌరమ్మ గొబ్బెమ్మగా దర్శనమివ్వటం ఆనవాయితి. ధనుర్మాసం 30రోజులూ అమ్మవారు గొబ్బమ్మగా పట్టణ ప్రజలకు దర్శనమిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం అమ్మవారిని అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసి బోయిలు రుద్రాక్షల పల్లకిలో ప్రతిష్టించారు. ఆలయ ఇన్సె పెక్టర్ వెంకటస్వామి దఫేదార్ రాజాలు వెంటరాగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో పుర ప్రజలకు దర్శనమిచ్చారు. ఉత్సవం నాలుగుమాడావీధుల్లో సాగింది.

## డ్రగ్స్ వాడకం మీ జీవితాలకు ప్రమాదకరం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



డ్రగ్స్ వాడకకం మీ జీవితాలకు ప్రమాదకరం, వినా శకరం అంటూ పలు విద్యాసంస్థలకు చెందిన విద్యా ర్థులు బుధవారం పట్టణంలో భారీ ర్యాలి నిర్వహిం చారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ శ్రీకాళహస్తి సమితి సారధ్యంలో ర్యాలి నిర్వహించారు. 'డ్రగ్స్ వద్దు భవిష్యత్తు ముద్దు' అంటూ విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రారంభానికి ముందు ఏఐఎస్ఎఫ్ తిరుపతిజిల్లా సహాయ కార్యదర్శి కోగిల మునిచందు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. నియోజకవర్గ కార్యదర్శి అభి సారధ్యంలో ర్యాలి నిర్వహించారు. మునిచందు మాట్లాడుతూ నేడుయువత మత్తు పదార్ధాలకు బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఈ కాలాన్ని వృధా చేసుకోరాదని సూచించారు కార్యక్రమాలను ఎఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శివ, అభి, చైతు, ముఖేష్, చరణ్, బాబి, ప్రదీప్, సురేష్‌లు నాయకత్వం వహించారు.

## బాలూను పరామర్శించిన బృందమ్మ



శ్రీకాళహస్తిలోని సీనియర్ తెలుగుదేశం కార్యకర్త మాజీ టౌన్‌బ్యాంకు డైరెక్టర్ బాలు డిల్లిబాబును బుధవారం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పరామర్శించారు. డిల్లిబాబు అనారోగ్యంతో చెన్నైలోని ఓ ఆపుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన విషయం తెలుసుకున్న బృందమ్మ చెన్నై వెళ్లి పరామర్శించారు.

# తిరుపతి డివిజన్

## మాటలు ప్రభుత్వం కాదు...చేతల ప్రభుత్వం

– ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతిరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణి చేపట్టింది. తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలు, వికలాంగులకు పింఛన్లు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతినెలా పింఛన్ల పంఫిణి కొనసాగిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని...చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు అలిమినేని మధు, కుర్రకాల్వ సుధాకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన పార్టీ అధ్యక్షుడు

పుత్తూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త :



మునిసిపాలిటీలోని 22వ వార్డులోని ఆరేటమ్మ కాలనీలో బుధవారం టిడిపి పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ పాలనలో లేని విధంగా ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన సీవీ శ్రీనివాసప్రసాద్

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 31 ప్రభాతవార్త:



వీఎస్ పురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్ పనులను డ్వామా పథక సంచాలకులు సి.వి.శ్రీనివాసప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం పని చేసిన ప్రతి కుటుంబం 100రోజులు పని పూర్తి చేసి ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని, ఉపాధిహామీ పథకం ద్వారా శ్రామికులకు పనులు కలిపించడంతో బాటు కమ్యూనిటీ ఆస్తులను సృష్టించడం వలన గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం వలన పట్టణాలకు దీటుగా ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకునవచ్చునని పిలుపునిచ్చారు. నిమ్మ చెట్లు, జీడీ మామిడి, మామిడి, బత్తాయి, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగతోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీపథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్యరక్షణకు, అంతర పంటల పెంపకంకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు కింద మూడు సంవత్సరాలు పాటు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.సరిత, అదనపు కార్యక్రమాధికారులు డి.చంద్రశేఖర్‌రాజు, ఏ.దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ భాను శేఖర్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్రుడు, మేట్ రాజేష్, ఉపాధిహామీ శ్రామికులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 31 ప్రభాతవార్త:



జనవరి 1 సెలవు సందర్భంగా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లను మండలంలో ఒక రోజు ముందుగానే బుధవారం విజయవంతంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, ఉపాధ్యక్షుడు ముని రాజా, పంచాయతీ సెక్రటరీ పెంచలయ్య, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు. పింఛన్ లబ్దిదా రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెన్షన్ల పంపిణితో ఒకరోజు ముందే నూతన ఏడాది

తిరుపతి హెల్త్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నాయకుడు జేబీ శ్రీనివాస్ అన్నారు బుధవారం తిరుపతి కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వార్డు లలో వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయ న పాల్గొని వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు అంద జేశారు. కొత్త ఏడాది ముందు రోజే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించి వారి ముఖాల్లో ఆనందం చూసామని అన్నారు. ప్రజలకు కష్టకాలంలో అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందని వారందరినీ తమ సొంత కుటుంబ సభ్యుల చూసుకునే బాధ్యత తెలుగు దేశంపార్టీతీసుకుంటుందని, తిరుపతినియోజకవర్గకార్యకర్తలకష్టసుఖాల్లోపాలుపంచుకుంటానని తెలిపారు.

## ముంపు బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే

కేవీబీ పురం, డిసెంబరు 31 ప్రభాతవార్త:

ముంపు బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే కేవీబీ పురం మండలంలోని కళత్తూరు, పాతపాళెంలలో పర్యటించి గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ దాతృత్వంతో ముంపు బాధిత కుటుంబాలకు గ్యాస్ సిలిండర్, టైలరింగ్ కుట్టు మిషన్లు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులను ఆదుకుంటున్న గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థతో పాటు బాధితులకు అండగా నిలుస్తూ తమవంతు సాయం అందించిన మిగిలిన స్వచ్ఛంద సంస్థలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## న కేవీబీ పురంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

కేవీబీ పురం, డిసెంబరు 31 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఒక రోజు ముందే జనవరి నెలకు సంబంధించిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం మండల కేంద్రమైన కేవీబీ పురంలో బుధవారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి వృద్ధులు, ప్రత్యేక అవసరాల వ్యక్తులు, వితం తవులు, డయాలసిస్ పేషెంట్లు, ఒంటరి మహిళలకు పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రేసియ స్స్వచ్ఛందసంస్థప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పేదల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ

కేవీబీ పురం, డిసెంబరు 31 ప్రభాతవార్త:



మండలంలోని రాజుల కండ్రిగ పంచాయతీలో రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మొగిలి మునస్వామి యా దవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే పింఛన్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూరపాటిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మునస్వామి యాదవ్, గోపినాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, కళత్తూరు మాజీ సర్పంచ్ రజిత, గోవర్ధన్‌కండ్లూర్ వాసు, దూడల మాధవరెడ్డి, లోకినాయుడు, వాసు నాయుడు, తిరుపాల్, భాస్కర్‌నాయుడు, కాలింగ్ రిజర్వాయర్ చైర్మన్ రాజారెడ్డి, మాధవరెడ్డి, సర్పంచ్ సురేష్, కూటమి నాయకులు బాబుయాదవ్, థామస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నేతలు

పుత్తూరు రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం, పుత్తూరు పట్టణంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పుత్తూరు పట్టణ అధ్యక్షుడు జగదీశ్వర్‌రాజు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కటికం నాగార్జున, జనసేన పుత్తూరు పట్టణ జనరల్ సెక్రటరీ చైతన్యసాగర్, జనసేన పుత్తూరు పట్టణ సెక్రటరీ మోనిష్ రాయల్ పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## సీఐటీయూ సభలను జయప్రదం చేయాలంటూ ఆటో ర్యాలీ

పుత్తూరు రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సీఐటీయూ అఖిలభారత మహాసభలు డిసెంబరు 31 జనవరి 1,2,3,4 తేదీల్లో విశాఖపట్నం నగరంలో జరగబోతున్నాయి. ఆ మహాసభలు జయప్రదం చేయాలని పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ సీఐటీయూ జెండా ఊపి ర్యాలీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నందయ్య, యాసిన్, బాషా, సుబ్రహ్మణ్యం, రాఘవమ్మ, వేలు తదితరులు పాల్గొన్నారు.

## 3న కోటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:పట్టణంలో రెడ్డి కల్యాణ మండపంలో జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శ్రీ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ కోటేశ్వరరావు చెప్పారు. బుధవారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జనవరి 3న ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమం ఉంటుందన్నారు. ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ హాజరవుతారని తెలిపారు. 1831 జనవరి 3న సావిత్రిబాయి పూలే జన్మించారని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా, సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. మహిళా లోకానికి ఆమె ఆదర్శమని చెప్పారు.

## పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ



కోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగిందని కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ చెప్పారు. వారు బుధవారం కోట, కొక్కుపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పింఛన్‌దారుల కళ్లల్లో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందని అహ్మద్ చెప్పారు.

## శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ



సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానం వారిచే ముద్రించిన నూతన ఆంగ్ల సంవత్సరాది క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా బుధవారం దేవస్థానం ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, పి.మాధవ నాయుడు, పామూరు మునస్వామి, ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అలవల శ్రీనివాసులు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఆదర్శమైన పింఛన్ల పంపిణీ వ్యవస్థ

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: రాష్ట్రంలో భారతదేశంలోనే ఆదర్శమైన పింఛన్ల పంపిణీ వ్యవస్థ అమల్లో ఉందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కెసిఎన్‌గుంట గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి నెలా సుమారు 17 కోట్ల రూపాయల మేరకు పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు కొక్కు శంకరయ్య, డి.మురళీరెడ్డి, పి.చంద్రారెడ్డి, కోటయ్య, కె.సుబ్రహ్మణ్యం, ఎస్.సుబ్రహ్మణ్యం, ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఎంపిడిఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్



నాయుడుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మంగపతి నాయుడు నగర్‌లో బుధవారం నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం నింపాలన్న లక్ష్యంతో నేడు సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు.

## హిందూ సనాతన ధర్మాన్ని సంరక్షించుకోవాలి



సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: హిందూ సనాతన ధర్మాన్ని సంరక్షించుకునేందుకు ప్రతి హిందువు బాధ్యత తీసుకోవాలని గన్నవరం భువనేశ్వరీ పీఠానికి చెందిన స్వామి కమలానందభారతి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మమని, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని సంరక్షించుకునేందుకు హిందూ సమాజానికి చైతన్యపరచాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. భారతదేశాన్ని విశ్వగురుగా చేయాలన్న ఆర్ఎస్ఎస్ లక్ష్యానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన బివి సుబ్బారావు, డాక్టర్లు అపరాజిత, ధనుంజయలు, విశాఖపట్నానికి చెందిన ఆర్ఎస్ఎస్ ప్రచారకర్త జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మ నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం



సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం 50 వేల రూపాయలు విరాళం అందింది. సూళ్లూరుపేట మండలం కోటపోలూరు గ్రామానికి చెందిన మేలకంటి చంద్రజిత్ యాదవ్ దంపతులు ఈ విరాళం మొత్తాన్ని దేవస్థానం అసిస్టెంట్ సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి చేతులు మీదుగా అందజేశారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

తడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆదేశాల మేరకు మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాలు వెలగలవాగు, తోపుకండ్రిక, పల్లిపాలెం, గొల్లలములువు, తడకండ్రిగ, బీవీ పాలెం, గ్రామాలలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తడ తహసిల్దార్ శరత్ బాబు తెలియజేశారు. జనవరి రెండవ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామాలలో రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు అధికారులకు ఇచ్చి కొత్తవి తీసుకెళ్లవలసిందిగా ఎమ్మార్వో శరత్ బాబు తెలియజేశారు.

# గూడూరు డివిజన్

## పేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మండలం అమ్మపాలెం, కుప్పం పల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ పథ కాలను ప్రజలకు యధావిధిగా అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లను పెంచి ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి నెల ఒకటో తేదీ అందరూ సంతోషంగా ఉండాలని ముందు రోజే పెన్షన్లు ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే నివాస గృహంలో పార్టీ కోసం కష్టపడిన వారిని సత్కరించారు. కష్టపడిన వారికి పార్టీ కార్యాలయం ద్రపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, ఎంపీపీ తనుజా రెడ్డి తదితరులు.

## నేటి నుండి శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ నుండి కార్యక్రమాలు

బాలాయపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ 526 రెవెన్యూ భూములు శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌కు బదలయించాలని తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. 1974 నిబంధనల ప్రకారం బాలాయపల్లి మండలం గూడూరు డివిజన్ నుండి శ్రీకాళహస్తి డివిజన్‌కు మార్చినట్లు తెలిపారు. ఈ మేరకు కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో తెలియజేశామని చెప్పారు. ఇకనుండి శ్రీకాళహస్తి డివిజన్కి వెళ్లి పనులు చేసుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు.

## రాజకీయ విభజనగా మారిన జిల్లాల పునర్విభజన

**వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ చేయకపోవడం విచారకరం**

**- వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి**

వెంకటగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : జిల్లాల పునర్విభజన రాజకీయ విభజనగా మారిందని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా విభజన జరిగిందని విమర్శించారు. వెంకటగిరిని రెవెన్యూ సభ్యులుగా చేయాలని తాను కోరినట్లు తెలిపారు. వెంకటగిరి రెవెన్యూ డివిజనల్ చేస్తే ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయినట్లు తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌లో ఓ విధంగా క్యాబినెట్ ఆమోదం అందుకు భిన్నంగా విభజన చేసినట్లు తెలిపారు. తుది నోటిఫికేషన్లో మార్పులు చేర్పులకు అవకాశం లేకపోలేదని ఊహాగానాలు ఉన్నట్లు చెప్పారు. గూడూరు నియోజకవర్గం విభజన విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా భిన్న ప్రతిపాదనలను ముందుకు తెస్తుండటం ప్రజలు అయోమయానికి గురైనట్లు తెలిపారు. ఈ నెల 31న రాబోయే తుది నోటిఫికేషన్ వెలువడిన తర్వాతే సమగ్రంగా వైఎస్ఆర్సిపి వైఖరి వివరిస్తాం అని తెలిపారు.

## వృద్ధులకు పెన్షన్లు పంపిణీ



వాకాడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీ పరిధిలో ఎంపీడీవో సాయిప్రసాద్ చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని 90 శాతం డిసెంబర్ 31 తారీకున ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేశామన్నారు. మండలంలోని 19 పంచాయతీలలో ఆయా పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది వృద్ధులు,దివ్యాంగులకు పెన్షన్లను పంపిణీ అందజేశారు.

## రేపటి నుంచి మండలంలో గ్రామ సభలు: డిప్యూటీ తహశీల్దార్

వాకాడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు 4వ ఫేస్‌లో భాగంగా వాకాడు మండలంలో జనవరి 2వ తేది నుంచి 7వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనవరి 2న ఉదయం 10.00 గంటలకు నాగులమ్రి బిట్ 1, నాగులమ్రి బిట్ 2, ఇస్కనట్టు ఎంపిపి స్కూల్ జువ్వినట్టు గ్రౌండ్ నందు, 3వ తేది 10.00 గంటలకు గూండ్లు, కొత్త చెరువు, చెన్నప్పగారి మిట్ట గ్రామాలకు సంబంధించి ఎంపిపి స్కూల్ సాయి బాలుపాలెం నందు, 5వ తేది ఉదయం 10.00 గంటలకు నామకాడు బిట్ 1 కొండూరు గ్రామ సచివాలయం నందు, 6వ తేది ఉదయం 10.00 గంటలకు ఉత్తరపాలెం, చెరుకుమూలం గ్రామాలు తిరుమూరు గ్రామ సచివాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారి ఇ. హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 7వ తేది ఉదయం 10 గంటలకు పొల్లకండ్రిగ గ్రామం బాలిరెడ్డిపాలెం సచివాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారి వై. శీనయ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ

**- తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణీ రెడ్డి**



గూడూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణిరెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, ఏ.ఎం.సి డైరెక్టర్ మల్లి శ్యామల, అల్లం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్షా సమావేశం



గూడూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త : పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జె.సి వెంకటేశ్వర్లు అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంకి పంపే ఫైల్స్‌ను నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. అనంతరం కార్యాలయ బోర్డులలో తిరుపతి జిల్లాకి బదులు నెల్లూరు జిల్లా పేరును ఏర్పాటు చేయాలని సూచించారు. గూడూరును నెల్లూరు జిల్లాలో విలీనం చేయడంతో జె.సి. వెంకటేశ్వర్లు మూడు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డివో వాణి రెడ్డి, గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, గూడూరు పురపాలక కమీషనర్ వెంకటేశ్వర్లు, గూడూరు ఎండివో మధుసూదన్ రావు, చిల్లకూరు, కోట మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లతో ఆర్థిక భరోసా



నాయుడుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు, వితంతు, వికలాంగులకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు బుధవారం నాయుడుపేట మండలంలోని మేనకూరు వద్దిగుంట కండ్రిగ గ్రామాల్లో ఆయన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు,వికలాంగులు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా గడుపుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు. మేనకూరు సర్పంచ్ సురేష్ పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ



నాయుడుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త : సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని రజక కాలనీలో బుధవారం తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత ఎన్టీఆర్ సామాజిక పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం నింపాలన్న లక్ష్యంతో నేడు సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు.

## ఇద్దరు ఎర్రదొంగలు అరెస్ట్...కారు సహా 9 దుంగలు సీజ్

చంద్రగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగయ్యగారిపల్లి వద్ద బుధవారం వేకువజామున ఎర్రచందనం తరలిస్తున్న ఇద్దరు నిందితులను అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు. తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీశాఖ అధికారి ఎన్.వెంకటరమణకు అందిన ముందస్తు సమాచారంతో.. తిరుపతి-పీలేరు మార్గంలోని నాగయ్యగారిపల్లి వద్ద గల టేకుతోటల్లో కాపుగాచిన అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి తమిళనాడుకు చెందిన రమేష్‌సురుతైయన్ (35), గోవిందరాజన్ వెళ్ళయన్ (37) ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడం పాటు కారుతో సహా, 9 ఎర్రచందనం దుంగలను సీజ్ చేశారు. మరి కొంత మంది నిందితులు పారిపోగా వారి కోసం గాలింపు చేపట్టారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆర్.ఎస్.చైతన్య, ఎఫ్‌బిఒలు సి.రవి, ఎం.సదాశివయ్య, సిబ్బంది రోహిత్, అంజన్ కుమార్, కుమార్, సురేంద్ర, హేమచంద్ర పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతుల్లో పందుల పెంపకంతో ఉపాధి అవకాశాలు



తిరుపతి విద్య, డిసెంబర్ 29 ప్రభాతవార్త : తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య వర్సిటీలో పశువైద్య కళాశాలలోని పశు ఉత్పత్తుల సాంకేతిక శాస్త్ర విభాగంరెగ్యులర్ యూజీ, పీజీ, పీహెచ్‌డీ బోధనతో పాటు యూజీ విద్యార్థుల కోసం "ఎర్న్ వైల్ యు లెర్న్ ఆన్ పోర్క్ ప్రాజెక్ట్" అనే ప్రత్యేక పథకాన్ని 1970 సంవత్సరం నుంచే విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రారంభించి అమలు చేస్తున్న విభాగంగా ఇది గుర్తింపు పొందింది.ఈ పథకంలో భాగంగా ఎంపికైన మూడవ సంవత్సరం బీ.వీ.ఎస్సీ అండ్ ఏహెచ్ విద్యార్థులకు శాస్త్రీయ పందుల పెంపక యాజమాన్య పద్ధతులు, పోషణ, పంది మాంసపు ప్రత్యేకతలు, పరిశుభ్రమైన పంది మాంస ఉత్పత్తుల్లో పాటించవలసిన మెలకువలపై ప్రాయోగిక శిక్షణ అందించబడుతోంది. ఈ విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 12 మంది విద్యార్థినీ-విద్యార్థులు ఐదు నెలల పాటు శాస్త్రీయ పందుల పెంపకం , పరిశుభ్ర పంది మాంస ఉత్పత్తులపై శిక్షణను పొందారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు,నగదు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ ఆర్.వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, చదువుకునే దశలోనే విద్యార్థులు ఉపాధి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. జగపతి రామయ్య మాట్లాడుతూ, "ఎర్న్ వైల్ యు లెర్న్" పథకం విద్యార్థుల్లో ప్రాయోగిక నైపుణ్యాలు, వ్యాపార దృష్టికోణం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 12 మంది విద్యార్థినీ-విద్యార్థులు సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి. విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రీయ పందుల పెంపక యాజమాన్య మెలకువలు, పోషణ, అలాగే పరిశుభ్ర పంది మాంస ఉత్పత్తులపై ఐదు నెలల పాటు ప్రాయోగిక శిక్షణను పొందారు.ఎల్పిటి విభాగాధిపతి డాక్టర్ జి. విజయభాస్కర్ రెడ్డి,డాక్టర్ సుధీర్, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ కొట్టే సాయికు సన్మానం



నగరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా నగరికి విచ్చేసి నఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ని జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి. గోపి రాయల్, నగరి నియోజకవర్గం జాతీయ కాపు సంఘం అధ్యక్షులు ఎంవి బాబుఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం దేశమ్మ అమ్మవారిని ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రచార కార్యదర్శి గోపి రాయల్, మాజీ ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ కెజె కుమార్, జాతీయ కాపు సంఘం సభ్యులు అయ్యప్ప, కదిరివేలు,మణి, సీనియర్ నాయకులు మణిగండన్, శేఖర్, దివాకర్, విలేకరి మణి, శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధుల నిర్వర్తించిన వారి సేవలను మరవదు

**- ఎస్పీ తుషార్ డూడి**



చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాత వార్త: అంకితభావంతో విధులు నిర్వర్తించిన వారి సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ మరవదని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్‌లో బుధవారం పదవి విరమణ పొందిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఎస్ఐ సురేంద్రబాబు, ఎన్ఆర్‌పేట ఎస్ఐ మురళీధరన్, చౌడేపల్లి హెడ్‌కానిస్టేబుల్ ఎస్ఎంకె మస్తాన్‌లను చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ తుషార్ డూడి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధుల నిర్వర్తించడం సవాళ్ళతో కూడిన పని అని, విధి నిర్వహణలో కుటుంబ జీవితంను త్యజించి నిబద్ధతతో ప్రజాసేవలో కొనసాగడం సాధారణ విషయం కాదన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబసభ్యులతో సమయం గడుపుతూ జీవితంను ఆనందంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ డాక్టర్ తరుణ్ పహ్వా, ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌బాబు, చిత్తూరు డిఎస్పీ టి.సాయినాథ్, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, ఆర్ఐ చంద్రశేఖర్, పోలీసు కార్యాలయ ఎఓ బాలాజీ వెంకటమోహన్, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు ఎప్పుడో



నాగలాపురం, డిసెంబరు 31 ప్రభాతవార్త: నాగలాపురం మండల పరిధిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసి, అడవికొడియం గ్రామానికి చెందిన రైతుల పొలాలను లీజుకు తీసుకుని పగలంతా భారీగా ఇసుకను డంపు చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరో వైపు డంపు చేసిన ఇసుకను రాత్రి వేళలో తమిళనాడుకు అక్రమంగా తరలిస్తు న్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణాసాగుతోందని స్థానికులు అంటున్నారు. రాత్రి వేళలో కొనసాగుతున్న తరలింపులు చూస్తుంటే అధికారులు ప్రకటనలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అరణియార్ వాగులో ఇసుక అక్రమంగా తరలించడంతో భూగర్భ జలాలుతీవ్రంగా తగ్గిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. అరణియార్ వాగులో ఇసుక తరలింపుకఉ తక్షణమే నిలిపి వేసి అక్రమాలకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మోకాలిమార్పిడి శస్త్రచికిత్సల రోగులకు చెన్నై ట్రస్ట్ సాయం

తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించు కుంటున్న రోగులలో ఏటా వందమందినుండి 150 మంది రోగులకు అయ్యే పూర్తిఖర్చును భరించడానికి చెన్నైకి చెందిన గుప్ హెల్త్‌కేర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను వినియోంచుకోవడంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఈఓఅనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు ,బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## ఫించన్ల కోసం పడిగాపులు కాసిన పండుటాకులు

**-అధికారుల నిర్లక్ష్యం -ఆలస్యంగా ఫించన్ల పంపిణీ**



చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని చేపట్టింది...ఒక రోజు ముందుగా అవ్వాతాతలకు ఫించను డబ్బులు అందించాలనే ఉద్దేశ్యంలో అధికారులను సన్నద్ధం చేసింది... అయితే ప్రభుత్వ ఆశయాన్ని చౌడేపల్లి మండల అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేసారు... మధ్యాహ్నం దాటినా ఫించన్లను పంపిణీ చేయక పోవడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు... మండలంలోని దిగువపల్లి పంచాయతీలో ఈ సంఘటన చోటు చేసుకొంది. దిగువపల్లి వీఆర్వోగా వున్న ఆశాలతను డిసెంబర్ 17న పుదిపట్లకు బదిలీ చేయగా అక్కడున్న దేవేంద్రను దిగువపల్లికి మార్చారు. అయితే మ్యాపింగ్ చేయడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించారు. దీంతో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే ఫించన్లను పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే దిగువపల్లి పంచాయతీలోని శింగిరివారిపల్లి, మిట్టపల్లి, దిగువపల్లి గ్రామాల్లోని దాదాపు 50మంది వృద్దులు ఇతరత్రా ఫించను దారులు సచివాలయం వద్దకు చేరుకొన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అక్కడే పడిగాపులు కాచినా ఎవరూ పట్టించుకోలేదని వారు వాపోయారు. ఎట్టకేలకు వీఆర్వో ఆశాలత కార్యాలయానికి చేరుకొన్నప్పటికీ ఆమె పంపిణీ చేయలేదు. తనను బదిలీ చేశారనీ, తాను ఫించన్లు పంపిణీ చేయలేనన్నారు. ఫించనుదారులు, సచివాలయం అధికారులు ఆశాలతల మధ్య కొంతసేపు వాగ్వావాదం జరిగింది. చివరకు కార్యదర్శి పవన్‌కుమార్ రిజిష్టర్‌లో తన చేవ్రాలు చేసి డబ్బును ఆశాలతకివ్వడంతో ఫించన్లను పంపిణీ చేసారు.

## ఎయిర్‌పోర్ట్ భూముల రైతులకు న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్

శాంతిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : శాంతిపురం, రామకుప్పం మండలాల్లో నిర్మించతలబెట్టిన ఎయిర్‌పోర్టుకు సంబంధించి భూములు కోల్పోయే రైతులకు తప్పక ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దండికుప్పంలో జరిగిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్డీఓ శ్రీనివాసులు రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు రైతుల భూములకు నష్టపరిహారంతో పాటుగృహాలు, భూములు, పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడ్తామన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించి తగు పరిహారం అందేలా చూస్తామన్నారు. కుప్పం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు 2009,2013 ఎల్ఎఆర్ చట్టం కింద భూసేకరణచేపడ్తామన్నారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే పలమనేరు, వి.కోట, మదనపల్లి ప్రాంతాల్లోని వ్యవసాయ ఉత్పత్తులు చెన్నై, కోల్‌కతా, ము ంబై, బెంగళూరు తదితర నగరాలకు ఎగుమతి చేసి రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. ఎయిర్‌పోర్టును 2027నాటికి అందుబాటులో తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాయన్నారు. కాగా చిత్తూరు జిల్లాలో 4లక్షలమంది ఎస్సీలు, 65వేలమంది ఎస్టీలకు జడ్పీ,కేంద్ర,జిల్లా నిధుల ద్వారా 201కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళిక అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటిదాకా 120కోట్లు వ్యయం చేశామన్నారు. డిఎస్పీ పార్థసారథి, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషి...అంతా ప్రశాంతం

తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు తొలిరోజు వైకుంఠఏకాదశి,రెండవరోజు బుధవారం ద్వాదశిని పూర్తిస్థాయిలో టిటిడి అధికారులు, పోలీస్, విజిలెన్స్ అధికారులు సమిష్టి కృషి, సమన్వయ సేవలతో అంతా ప్రశాంతంగా జరిగింది. పూర్తిగా ఆన్‌లైన్‌లో టోకెన్లు విడుదల చేసి అందుకున్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించినా,టోకెన్ లేని భక్తులకు ఆలయం వెలుపల, మాఢవీధుల్లో చక్కటి ఏర్పాట్లతో ,ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన ఆలయాల నమూనాలతో భక్తులు వైకుంఠదర్శనం చేసుకున్నంత పుణ్యంకలిగిందని విశ్వాసం వ్యక్తం చేయడం వెనుక టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓఅనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం సఫలీకృతులయ్యారు.

## పేదల కళ్లలో వెలుగులే ముఖ్యమంత్రి లక్ష్యం :గంజి మాధవయ్య



పుత్తూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త : పేదల కళ్లలో వెలుగులు చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజి మాధవయ్య అన్నారు. అందులో భాగంగా ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. బుధవారం రామకృష్ణాపురం పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో ఆయన పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట గజపతి, హరిప్రసాద్, వరప్రసాద్, జగయ్యరాయల్, బాబురాయల్, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.